# 17. ఆకుకూరలు



పాఠం

రండి రండి రారండి
ఆకుకూరలు కొనరండి
గోంగూర, తోటకూర
పాలకూర, మెంతికూర
ఆకుకూరలు తినరండి
కంటికి ఎంతో మేలండి

రండి రండి రారండి
ఆకుకూరలు కొనరండి
బచ్చలికూర, కొత్తిమీర
చుక్కకూర, చేమకూర
ఒంటికి ఎంతో బలమండి
అన్నీ తింటే మేలండి.



## వినండి - మాట్లాడండి



(అ) గేయాన్ని పాడండి. అభినయించండి.

(ఆ) పాఠం బొమ్మ చూడండి. ఏం చేస్తున్నారో చెప్పండి.

(ఇ) మీ ఊరిలో దొరికే ఆకుకూరలు ఏవి?

(ఈ) ఆకుకూరలతో ఏమేం చేస్తారు?

(ఉ) కూరగాయలు అమ్ముతున్నట్లు, ఆకుకూరలు అమ్ముతున్నట్లు నటించండి.

## చదవండి

(అ) కింది వాక్యాలను, పదాలను గేయంలో గుర్తించండి.

1. రండి రండి రారండి.
2. కంటికి ఎంతో మేలండి.
3. ఆకుకూరల పేర్లు గుర్తించి వాటి కింద గీత గీయండి.

(ఆ) గేయంలో( ు ) కొమ్ము, ( ూ ) కొమ్ముదీర్ఘం ఉన్న పదాలను గుర్తించి '◯' చుట్టండి. చదవండి.

(ఇ) కింది బొమ్మలను చూడండి, వాక్యాలను చెప్పండి. కింది వాక్యాల్లో ' ు ', ' ూ ' ఉన్న అక్షరాలకు '◯' చుట్టండి. చదవండి.



పాప గుడికి బయలుదేరింది



దారిలో పూలదండలు కొన్నది



పూలదండలు పూజారికి ఇచ్చింది.

© SCERT not to be republished

(ఈ) కింది గళ్లలోని ('ు', 'ూ') తో ఉన్న అక్షరాలను తేడాతో చదవండి. వాటితో ఏర్పడే పదాలు చెప్పండి.

| | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | స |
| ు | కు | గు | చు | జు | టు | డు | తు | దు | ను | పు | బు | ము | యు | రు | లు | వు | శు | సు |
| ూ | కూ | గూ | చూ | జూ | టూ | డూ | తూ | దూ | నూ | పూ | బూ | మూ | యూ | రూ | లూ | వూ | శూ | సూ |

(ఉ) కింది బొమ్మలను చూడండి. పదాలను చదవండి. అక్షరాలను గుణింతాల చార్టులో గుర్తించండి.







| పులి | పాము | మూడు | ఆవు | దూడ |
|---|---|---|---|---|
| పు లి | పా ము | మూ డు | ఆ వు | దూ డ |

(ఊ) కింద గీత గీసిన అక్షరాలలో తేడా గుర్తిస్తూ పదాలు చదవండి.

కుండ – కూజా    తుపాకి – తూనీగ    బురద – బూడిద

గుడి – గూడు    దురద – దూరం    మునగ – మూడు

చురుకు – చూరు    సురుగు – నూరుగురు    రుచి – రూపాయి

రాజు – జూలు    పులుసు – పూలు    సుడి – సూది

(ఎ) కింది అక్షరాలను కలుపుతూ పదాలు చదవండి. రాయండి.

క, గు, బ, త, అ, ద, ప → రువు




........................ ........................

........................ ........................

........................ ........................

........................

© SCERT not to be republished

(ఏ) కింది వాక్యాలు చదవండి.

* రూపాయికి మూడు గులాబీ పూలు.
* కాకిరంగు నలుపు.
* చింతకాయ పులుపు.
* ఆకుకూరలు తినడం మంచిది.
* దూడ పాలు తాగింది.





## రాయండి

(అ) కింది గళ్లలోని అక్షరాలకు ా ి ీ ు ూ ఉంచి రాయండి.

| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | స |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ా | కా | | | | | | | | | | | | | | | | | |
| ి | కి | | | | | | | | | | | | | | | | | |
| ీ | కీ | | | | | | | | | | | | | | | | | |
| ు | కు | | | | | | | | | | | | | | | | | |
| ూ | కూ | | | | | | | | | | | | | | | | | |

(ఆ) పై అక్షరాలతో ఏర్పడే పదాలు రాయండి.

.................................... ....................................

.................................... ....................................

.................................... ....................................

.................................... ....................................

.................................... ....................................

.................................... ....................................

.................................... ....................................

.................................... ....................................



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

© SCERT not to be republished

(ఇ) సరైన పదాలతో ఖాళీలను పూరించండి.

(పులుపు, ఆకుకూరలు, గులాబీ, గుడి)

1. ........................ పూలు అందంగా ఉంటాయి.

2. చింతకాయ ........................

3. మనం ........................ తినాలి.

4. పావురం ........................ మీద ఉంది.

(ఈ) కింది పదాలలో గీత గీసిన అక్షరానికి ' ా ' చేర్చి చదవండి. రాయండి.



1. త నీ గ ........................

2. క తు రు ........................

3. గ డు ........................

4. య రి యా ........................

5. ప జా రి ........................

(ఉ) కింది అక్షరాలకు ' ు (కొమ్ము)' ఉంచి చదవండి. రాయండి.

ఉదా: గ ర వ - ...గురువు...

1. ప ల స - ........................

2. న ద ర - ........................

3. ప ల ప - ........................

4. బ ర జ - ........................

5. బ డ గ - ........................

6. న ర గ - ........................

(ఊ) గళ్లలోని పదాలు చదవండి. పక్షులు, జంతువులు వేరుచేసి రాయండి.

| | | |
|---|---|---|
| ఆవు | పంది | కాకి |
| చిలుక | జింక | పావురం |
| పులి | బాతు | పాము |

| పక్షులు | జంతువులు |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |

# కావాలి, కావాలి




© SCERT not to be republished


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ